# రాయదుర్గంలో ఘనంగా శతమాన హిందూ సమ్మేళనం




హిందూ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న శ్రీశ్రీశ్రీ కరేబసవ రాజేంద్ర స్వామీజీ , సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు

**రాయదుర్గం రూరల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణంలో కనేకల్ రోడ్డు మార్కెట్ యార్డ్ నందు శనివారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా విశ్వ హిందూ మహా సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ గవి మఠం శ్రీ శ్రీ శ్రీ




కార్యక్రమానికి హాజరైన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ, హిందూ సమ్మేళనానికి హాజరైన ప్రజలు

కరి బసవ రాజేంద్ర మహా స్వాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో మన భారత దేశం ఎంతో మహోన్నతమైనదని మహా శక్తివంతమైనదని అనేక సాంప్రదాయాలకు సంస్కృతులకు ఆయుర్వేదనకి పుట్టిన ఇల్లు అని తెలిపారు. భారత దేశంలో మనకు ఒక గొప్ప చరిత్ర ఉందని గడప లోపల ఉంటే కులమని గడప దాటితే హిందువులమని అందుకే అనాదిగా చరిత్ర పుటల్లో హిందువుల ఐకమత్యంగా మెలిగిన ఎన్నో చరిత్ర ఘట్టాలు ఉన్నాయని భారత దేశ స్వతంత్రం కోసం మన హిందూ జాతి నిస్వార్థంగా భావితరాలు స్వతంత్రంగా జీవించాలని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసారని అది మన భారతదేశం గొప్పతనం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక సందర్భంలో చైనా దేశం కు భారతదేశంకు బార్డర్లో యుద్ధం జరుగుతున్నప్పుడు చైనా దేశం యొక్క సైన్యాధ్యక్షుడు వారి సైనికులతో ఇలా అన్నాడంట మనం మన జీతం కోసం పని చేస్తే భారత సైనికులు భారత దేశ సంరక్షణ కోసం చేస్తున్నారని వారి దేశ స్వాతంత్రం కోసం చేస్తున్నారని వారు జాతి కోసం చేస్తున్నారని అది భారతదేశం గొప్పతనం అని స్వామివారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బడి పిల్లలనుండి భారతదేశ చరిత్ర ఘట్టాలకు సంబంధించి దేశ సంప్రదాయాలకు సంబంధించి వారి పాత్రలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి పొరాళు శిల్ప, ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్యశాల కంటి వైద్యులు సుహాసిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రాయదుర్గం పట్టణ విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ జయ నాయక్ పట్టణ ఎస్సై ప్రసాదు ఏఎస్ఐ భాస్కర పోలీస్ సిబ్బందితో పర్యవేక్షణ చర్యలు తీసుకున్నారు.

# ఉరవకొండలో సజావుగా నవోదయ ప్రవేశ పరీక్ష

**-144 మంది విద్యార్థులు హాజరు, 120 గైర్హాజరు**



ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

**ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త**

నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో చేరేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్ష శనివారం ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సజావుగా జరిగింది. ఉరవకొండ పరీక్షా కేంద్రానికి 264 మంది విద్యార్థులను కేటాయించగా 144 మంది విద్యార్థులు మాత్రమే హాజరుకాగా 120 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రవేక్ష పరీక్షను పరీక్షా కేంద్రం చీఫ్ సత్యనారాయణ, లేపాక్షి నవోదయ నుంచి వచ్చిన సీఎల్వో సుధాకర్ పర్యవేక్షించారు. ప్రవేశ పరీక్ష సందర్భంగా పాఠశాల ఆవరణం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కిటకిటలాడింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోస్తు నిర్వహించారు.

# మహిళలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడమే లక్ష్యం

**-అవగాహన కార్యక్రమంలో సెర్ఫ్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు**



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయ వాహిని ఫౌండేషన్ ప్రతినిధి వాసు

**ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త**

మహిళలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడమే లక్ష్యమని సెర్ఫ్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో శనివారం గొర్రెలు, పొట్టేళ్ల పెంపకందారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.శ్రీనివాసులుతోపాటు విజయ వాహిని ఫౌండేషన్ (టాటా ట్రస్టు) వాసు, శంకర్‌నాయక్, జిల్లా జీవనోపాధుల విభాగం ప్రాజెక్టు మేనేజర్ గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ



హాజరైన మహిళలు

మాట్లాడుతూ మహిళల నైపుణ్యాలు, ఇప్పటికే అందుబాటులోవున్న మౌళిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. మీట్, లెదర్ ప్రాసెసింగ్ యూనిట్, గొర్రెలు, పొట్టేళ్ల పెంపకందారులకు మార్కెటింగ్ సౌకర్యం, ఉత్పాదకత పెంపచడం, వాక్సినేషన్ గ్రేసింగ్, షెడ్ల నిర్మాణం, ఉత్పత్తిదారులను భాగస్వాములను చేయడం తదితర అంశాలపై డైరెక్టర్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వెలుగు ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంక్ కోచింగ్...!

**12 మంది విద్యార్థినులకు సంవత్సరంపాటు అన్ని సౌకర్యాలతో ఉచిత శిక్షణ...!**



చెక్కును అందిస్తున్న ట్రస్టు నిర్వాహకులు

**ధర్మవరం, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ, ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సంస్కృతి సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, నేడు సంస్కృతి సేవా సంస్థ కార్యదర్శి శ్రీ ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి గారు, ధర్మవరం నుండి ఎంపికైన 12 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఒక నెలకు హాస్టల్ భోజన సదుపాయాల నిమిత్తం రూ.42,000/ విలువైన చెక్కును నంద్యాల జిల్లా గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సంస్థ నిర్వాహకులకు అందజేశారు.

# శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన



మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**యల్లనూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

యల్లనూరు మండలం కొడవండ్లపల్లి గ్రామంలో శనివారం ఎస్ఐ రామాంజనేయరెడ్డి, పిఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పి ఉత్తర్వుల మేరకు పుట్లూరు సిఐ సత్యబాబు ఆదేశాలతో అనంతపురం నుండి వచ్చిన శక్తి యాప్ టీం వారు మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పోలీస్‌శాఖ వారు సమన్వయంతో నిర్వహిస్తున్న శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. మహిళలు తమ స్మార్ట్ మొబైల్‌ఫోన్లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ వల్ల ఉపయోగాలను వివరించారు. అలాగే డయల్ 100, 112 గురించి అవగాహన కల్పించారు. అలాగే తప్పిపోయిన పిల్లల గురించి యాప్‌లో ఎలా ఫిర్యాదు చేయాలి, అలాగే రాత్రి వేళల్లో మహిళలకు ప్రయాణ సమయంలో బస్ మిస్ అయిన సందర్భంలో ఆ ప్రదేశాలలో నైట్ షెల్టర్లను ఎలా ఉపయోగించుకోవాలో అన్న విషయాలపై మహిళలకు అవగాహన కల్పించారు.

# ఘనంగా శ్రీకాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాలు

**పెద్దపప్పూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



పెద్దపప్పూరులో వెలసిన శ్రీకాశిరెడ్డినాయన ఆశ్రమంలో శనివారం స్వామివారి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాశిరెడ్డినాయనకు అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో పాటు ఆకుపూజలు చేపట్టారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

← శ్రీకాశిరెడ్డినాయనకు పూజలు నిర్వహించిన దృశ్యం

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**-ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్.హరిప్రసాద్ యాదవ్, కౌకుంట్ల చాకరి రవి**

**-ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను తనిఖీచేసి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా**




ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు ఎస్.హరిప్రసాద్ యాదవ్, కౌకుంట్ల చాకరి రవి, ల్యాబొరేటరీను పరిశీలిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త**



వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరితో మాట్లాడుతున్న కమిటీ డివిజినల్ సభ్యులు

ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు ఎస్.హరిప్రసాద్ యాదవ్, కౌకుంట్ల చాకరి రవి కోరారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను శనివారం వారు తనిఖీ చేశారు. ఆసుపత్రి వార్డుల్లో పర్యటించి అక్కడ అందుతున్న వైద్య సేవల గూర్చి ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగులను పరామర్శించి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబొరేటరీ, మందులు ఇచ్చే గది, కట్లు కట్టే గది, అత్యవసర వైద్య చికిత్స గదులను సందర్శించి అక్కడ ఏర్పాట్లును తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరితో సమావేశమై పలు అంశాలను చర్చించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతోందని వైద్యాధికారి వారికి వివరించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు ఎస్.హరి ప్రసాద్ యాదవ్, కౌకుంట్ల చాకరి రవి మాట్లాడుతూ ఆసుపత్రిను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని గతం కంటే రోగులకు మెరుగైన వైద్య సేవలు రోగులకు అందుతున్నాయని తమ పరిశీలనలో తేలిందని వివరించారు.

# పట్టణ నడిబొడ్డున రోడ్డు ప్రమాదం.

**ఒకరి పరిస్థితి విషమం... బెంగళూరుకి తరలింపు.**



తీవ్రంగా గాయపడ్డ యువకుడు

**గోరంట్ల డిసెంబర్ 13 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో గల మార్కెట్ యార్డ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన చోటుచేసుకుంది, క్షతగాత్రుని తల్లి రామలక్ష్మమ్మ తెలిపిన వివరాల మేరకు సిరగం వాండ్లపల్లి గ్రామానికి చెందిన అశోక్ కుమార్ (30)మరియు సతీష్ కుమార్ లు ట్రాక్టర్ గ్యారేజ్ వద్దకు వెళ్ళి ద్విచక్ర వాహనం లో వెళుతుండగా మోర్ సూపర్ మార్కెట్ ఎదుట ఎదురుగా వెళుతున్న ముగ్గురు యువకులు ఒకే ద్విచక్ర వాహనంలో కుడి వైపు కు తిరగడంతో వారి ద్విచక్ర వాహనాన్ని తగిలి కింద పడ్డారు,దీంతో అశోక్ కుమార్ తలకు తీవ్ర గాయాలయ్యాయి, పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు వినోద్ కుమార్ ప్రథమ చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించినట్లు తెలిపారు,సతీష్ కుమార్‌కు స్వల్ప గాయాలు కావడంతో ప్రథమ చికిత్సలు నిర్వహించారు,అశోక్ కుమార్ తల్లి రామలక్ష్మమ్మ జరిగిన సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సిమెంట్ విద్యుత్ స్తంభం ఏర్పాటు

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయిస్తున్న కౌన్సిలర్ రసూల్‌బీ

తాడిపత్రి పట్టణంలోని 25వవార్డు వడ్లపాలెం లోని సున్నపువీధిలో ఐరన్ విద్యుత్ స్తంభం స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని శనివారం వార్డు కౌన్సిలర్ రసూల్‌బీ ఏర్పాటు చేయించారు. గతంలో కొన్ని సంవత్సరాల నుండి వుంటున్న ఐరన్ విద్యుత్ స్తంభంకు వర్షం వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా అవుతుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేవారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ రసూల్‌బీ ఐరన్ విద్యుత్ స్తంభం స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పురుషులతో పాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా సమాజంలో రాణించాలి

**-వైసిపి నియోజకవర్గం మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి**

**తాడిపత్రిటౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



ఆటో డ్రైవర్లకు లైసెన్స్‌లు, యూనిఫాం అందచేసిన దృశ్యం

పురుషులతో పాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా సమాజంలో రాణించాలని వైసిపి తాడిపత్రి నియోజకవర్గం మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం విఆర్ రామిరెడ్డితో పాటు ఆయన కుమారుడు విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి పది మంది ఆటో డ్రైవర్లకు ఉచితంగా లైసెన్సులు, యూనిఫాం అందచేశారు. ఈ సందర్భంగా విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. అందువలన పేద ఆటో డ్రైవర్లు లైసెన్స్ లేని కారణంగా పెనాల్టీల భారంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, జీవనం గడపడమే కష్టంగా వుందని వారు సమాజంలో చట్టాలను గౌరవించే విధంగా, ప్రయాణికులకు జవాబుదారీగా, క్రమశిక్షణతో నడుచుకొని ఉండాలన్న ఆశయంతో పదిమంది ఆటో డ్రైవర్లకు ఉచితంగా డ్రైవర్ లైసెన్సులు, యూనిఫాం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆసక్తిగల మహిళలు ముందుకు వస్తే వారికి ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటుచేసి మరియు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు డ్రైవింగ్ యూనిఫామ్ కూడా ఉచితంగా అందచేస్తామని ఆయన తెలియచేశారు.

# కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలి

**- డాక్టర్ ఊరుకుందప్ప**



విద్యార్థిని విద్యార్థులకు సూచనలిస్తున్న డాక్టర్ ఊరుకుందప్ప

**తాడిమర్రి డిసెంబర్ 13 (ప్రభాతవార్త)**

తాడిమర్రి లోని కేజీబీవీ పాఠశాల మరియు బిసి హాస్టల్లో వైద్యాధికారి హరిత సూచనల మేరకు ఆప్తలామిక్ వైద్యాధికారి ఉరుకుందప్ప కళ్ళకలకపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊరుకుందప్ప మాట్లాడుతూ కళ్ళ కళ్ళక పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తగు జాగ్రత్తలు పాటిస్తే మూడు నుంచి నాలుగు రోజులు దాని గదే తగ్గిపోతుంది అని విద్యార్థులకు తెలియజేశారు. కళ్ళ కలక వచ్చిన వారు ఇతరులకు దూరం పాటించి ఒకరి వస్తువులు ఒకరు తాగకుండా చేతులు శుభ్రపరుచుకుంటూ పరిశుభ్రత పాటిస్తూ ఉంటే ఒకరి నుంచి ఒకరికి సంక్రమించకుండా నివారించవచ్చు. సొంత వైద్యం చేసుకోకుండా డాక్టర్లు చూసిన మేరకే మందులు వాడాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమం లో ఆప్తలామిక్ ఆఫీసర్ ఊరుకుందప్ప బీసీ హాస్టల్ వార్డెన్ విష్ణు, హెల్త్ సూపర్వైజర్ రాంకుమార్, కేజీబీవీ ఏఎన్ఎం శివమ్మ,హెల్త్ అసిస్టెంట్స్ హర్షవర్ధన్, జానకిరామ్ తదితరులుపాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి మాలదారులకు అన్నదానం

**యాడికి, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



అయ్యప్ప మాలదారులు భిక్ష చేస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం గాదంశెట్టి బలరామయ్య కుటుంబం అయ్యప్ప మాలదారులకు భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. బలరామయ్య కుమారుడు మద్దిలేటి సాయి జన్మదినాన్ని పురస్కరించుకొని దాదాపు 400 మంది అయ్యప్ప మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల కుటుంబసభ్యులతో పాటు అయ్యప్పస్వామి ఆలయ అర్చకులు, మాలదారులు పాల్గొన్నారు.

# శ్రీరంగనాథునికి పంచామృతాభిషేకాలు

**తాడిపత్రిరూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి శనివారం ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్ర కుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**అమడగూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

అమడగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఫైరోజాబేగం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలను, వాటి రికార్డులను పరిశీలించారు. ఫార్మశీని, ల్యాబ్, కంప్యూటర్ గదిని, వార్డు, కాన్పు గదులను పరిశీలించారు. టీకాల కార్యక్రమం నిర్వహణ గురించి ఆరా తీశారు. వాక్సిన్ లాజిస్టిక్ ఫారం పుస్తకాన్ని పరిశీలించారు. గర్భవతులకు, చిన్న పిల్లలకు వేసే వాక్సిన్ అన్ని సచివాలయాల నుండి తీసుకెళ్లినట్లు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. వాక్సిన్, మందుల కొరత లేకుండాచూసుకొని రోగులకు గర్భవతులకు, బాలింతలకు ఇతరులకు మెరుగైన సేవలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి ప్రజలకు వివరించి, వారికి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రి లోని రికార్డులు, ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 21వ తీదీన జరగబోవు పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఓ. పి. సేవలను, ఇతర సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తున్నట్లు పి.హెచ్.సి. వైద్యాధికారి డాక్టర్ అపర్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఇర్ఫాన్‌బాషా, నాగమ్మ, స్టాఫ్ నర్సు అపర్ణదేవి, ఫార్మసీ ఆఫీసర్ రామునాయక్, కార్తీక్‌రెడ్డి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 13-12-2025 PM 11:10 Page 1



## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త



లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మార్గశిర శుద్ధ నవమి శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆకు పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

### - రూ.2 లక్షలకుపైగా ఆస్థి నష్టం

రామగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



కాలిపోతున్న డ్రిప్, మొక్కజొన్న సొప్ప



కాలిపోయిన ల్యాడర్, మొక్కజొన్న సొప్ప

మండలంలోని ఏడుగుర్రాలవల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.2లక్షలకుపైగా ఆస్థి నష్టం సంబవించింది. గ్రామానికి చెందిన బాసి నారాయణ వ్యవసాయ పొలంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి పశుగ్రాసానికి చెందిన మొక్కజొన్నతోపాటు అందుకు ఏర్పాటు చేసిన డ్రిప్ వైర్లు, స్టార్టర్, బంజరు కేబుళ్లు, కేబుల్ వైర్లు మొత్తం కాలిపోయాయి. ఇతనుసోదరుడైన గోపన్న పొలంలో కూడా మొక్కజొన్నసొప్పుతోపాటు ల్యాడర్ కూడా కాలిపోయింది. ఉన్నఫలంగా పంటలు రావడంతో దానిని గమనించిన రైతు అక్కడికి వెళ్లి చూసేలోపే మొత్తం కాలిపోయిందని, మండలను ఆర్పేందుకు కూడా వీలు కాలేదని రైతు వాపోయాడు. తిరిగి వీటిని అన్నింటిని ఏర్పాటు చేసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇలాంటి పరిస్థితుల్లో రూ.2 లక్షలు వెచ్చించాలంటే తలకు మించిన భారమవుతుందని బాధితరైతు వాపోయాడు. అయితే ప్రభుత్వం నుంచి రైతుకు సాయం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్, వైసిపిని వీడి పలువురు టిడిపిలోకి..

### - కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



సర్పంచులను టిడిపి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

అగళి మండలంలో శనివారం ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆలూడి పంచాయితీ సర్పంచు బసవరాజు, కొమరేపల్లి సర్పంచు రామన్న, ఆలూడి పంచాయితీ ఎంపిటిసి బసవరాజు, వైస్‌ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, రామణపల్లి పంచాయితీకి చెందిన వైసిపి నాయకులు మాజీ డీలర్ శివయ్య, శ్రీనివాసులు, తిమ్మరాజు, బూది తిమ్మన్న, హనుమంతరాయ కృష్ణప్ప, నాగభూషణ, వీరితోపాటు 10 కుటుంబాల వారు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పసుపు కండువా వేయించుకుని టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి ఎంపిటిసిలు, సర్పంచులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన కుటుంబాల వారు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యామని, అదే విధంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు జోడెద్దుల్లా నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్నారని ఆ అభివృద్ధి సంక్షేమాన్నిచూసి వైఎస్ఆర్‌సిపి, కాంగ్రెస్ పార్టీకి స్వస్తి చెప్పి పసుపు కండువాలు కప్పుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, ఎంపిపి రేణుకా కామరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు కెంచ యాదవ్, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కాలబైరస్వామి గ్రామోత్సవం

### ఆకట్టుకున్న చిన్నారుల కోలాటాలు, గురవయ్యల నృత్యాలు

ధర్మవరంటౌన్, డిసెంబరు 19 ప్రభాతవార్త



రథంపై ఊరేగుతున్న కాలబైరవుడు



గ్రామోత్సవంలో కోలాటం ఆడుతున్నమహిళలు

పట్టణంలోని కాలబైరవస్వామి గ్రామోత్సవం శనివారం వైభవంగా సాగింది. పట్టణంలోని లక్ష్మీచక్రవర్తి థియోటర్ ఎదురుగా ఉన్న స్వయంభు కాల బైరవస్వామి ఆలయంలో శ్రీమహాకాలబైరవాష్టమి వేడుకలలోభాగంగా శునక వాహనంపై పుర్రెల హారాలతో ఆయుదాలు ధరించి భీకరుడైన బైరవుడు చూసేందుకు ఒకింత భయం గొల్పేలా కనిపించారు. శనివారం సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. కాలబైరవ ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ఉంచి పురవీదుల్లో ఊరేగించారు. రథం ముందు గురవయ్యలు నృత్యాలు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు చేస్తూ ముందుకు సాగారు. పురవీదుల్లో కాలబైరవున్ని కీర్తిస్తూ వారు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## కంది రైతులు పేర్లు ఆర్ ఎస్ కే లలో నమోదు చేసుకోండి

వజ్రకరూర్ డిసెంబర్ 13 ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మదలచుకున్న రైతులు వారి పేర్లను ముందు గా రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మధుకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.త్వరలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుండి కందులను కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం క్వీంటా 8000రూపాయలు చెల్లించనుందన్నారు. ఈ పంట నందు నమోదు చేసుకున్న రైతుల కందులను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా దూసుకుపోతుంది.. ఎమ్మెల్యే రాజు.

మడకశిర టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త



గ్రామ సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

కూటమి ప్రభుత్వం లో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిల దూసుకుపోతుందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవిందపురంలో సచివాలయం హెల్త్ సెంటర్ భవనాలను శనివారం స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలతో కలిసి రిబ్బన్ కత్తిరించి సచివాలయాలం, హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభించారు.ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా దూసుకుపోతుంది. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతోంది. ప్రజల వద్దకే పాలనను అందించేందుకు ప్రభుత్వం అనేక పథకాల ద్వారా సచివాలయాలు, హెల్త్ సెంటర్లను నిర్మిస్తోంది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ లు చాలా కృషి చేస్తున్నారు. నేడు అందుబాటులోకి వచ్చిన సచివాలయం, హెల్త్ సెంటర్ భవనాలను ప్రజలు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. ప్రభుత్వ హెల్త్ సెంటర్లలో ఉచిత వైద్య సదుపాయాలు అందుతాయి. ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజలకు ఉచిత వైద్యం విషయంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలి. కూటమి పాలనలో పేద ప్రజలకు ఉచిత వైద్యం, విద్యే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ లు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, గోవిందపురం గ్రామ నాయకులు, సచివాలయ అధికారుల, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీ కేసులకు చక్కటి పరిష్కారవేదిక లోక్ అదాలత్

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త

రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తిలో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐపిసి సిసి కేసులు 50, మద్యం సిసి కేసులు 69, చెక్‌బౌన్స్ కేసులు 3, (మెయింటైన్స్ )కేసులు 2, బాంక్ పి ఎల్ సి కేసులు 2, ఎస్టిసి పెట్టి కేసులు 38 కేసులతో కలుపుకొని లోక్ అదాలత్ లో మొత్తం 164 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకుచక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు. కేవలం చిన్న పాటి తగాదాలతో మనస్పర్ధలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షి దారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు.చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారుల మధ్య సయోధ్య కుదిరితే చెల్లింపులకు దశలవారీ అవార్డు జారీ చేస్తామన్నారు. సుదీర్ఘకాలగా కొనసాగుతున్న సివిల్ తగాదాలు, విభాగపు పరిష్కారకోసం కోర్టును ఆశ్రయించిన వారు సైతం పట్టింపులకు పోకుండా సర్దుబాటు ధోరణిలో పరిష్కరించుకునేందుకు చక్కటి అవకాశం లోక్ అదాలత్ కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు రాజేంద్రప్రసాద్ రెడ్డి,నిడిమామిడి శ్రీనివాస్, లెక్కల యదుభూషన్, కుంచేపు శ్రీనివాసులు,నాగేంద్ర, మోనిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15 న జిల్లా కేంద్రానికి వైకాపాశ్రేణులు తరలిరండి

అమరాపురం డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఎంపీపీ ఈరన్న దృశ్యం

అమరాపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈనెల 15న పుట్టపర్తికి కోటి సంతకాల ప్రతులను జిల్లా కేంద్రానికి అందించేందుకు తరలిరావాలని అమరాపురం ఎంపీపీ ఈరన్న పిలుపునిచ్చారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ మంత్రిఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో రెండు నెలలుగా మండల పరిధిలో కోటి సంతకాల కార్యక్రమంలో చురుగ్గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని దిగ్విజవంతం చేసినందుకు ప్రతి ఒక్క కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భారీ ర్యాలీలో మండలంలోని రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ,నియోజకవర్గస్థాయి నాయకులు అమరాపురం మండలంలోని 11 పంచాయతీల కన్వీనర్లు పంచాయతీల కార్యవర్గ సభ్యులు పంచాయతీల ఇన్చార్జీలు ఎంపీపీ వైస్ ఎంపీపీలు వైయస్సార్ ఎంపిటిసిలు సర్పంచులు పంచాయతీలలో ఉన్న అనుబంధ కమిటీ అధ్యక్షులు కమిటీ కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరవ్వాలని కోరుకుంటూ కచ్చితంగా హాజరవ్వాలని కోరారు.

## పాడి రైతులు పెయ్య దూడ వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోండి...!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త



పాడి రైతులకు సమాచారం తెలుపుతున్న పశువైద్యాధికారి డాక్టర్ శేఖర్

పాడి సంపదను పెంపొందించడానికి పెయ్య దూడ పుట్టుక కోసం ప్రత్యేక వ్యాక్సిన్ వేస్తున్నామని పశుసంవర్ధనా శాఖ వైద్యులు శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాడి పశువుల్లో ఆడదూడలు పుట్టుట కోసం ప్రత్యేక వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. ఈ వ్యాక్సిన్ ఖరీదు రూ. 500 ఉంటుంది. రైతు వాటా రూ. 150 చెల్లించాల్సి ఉండగా ఎలాంటి రుసుము లేకుండా వ్యాక్సిన్ ఉచితంగా వేస్తున్నామని వైద్యులు తెలిపారు. పాడి పశువులు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ ప్రణాళికను అమలు చేస్తుందని ఆయన వివరించారు. వ్యవసాయం తర్వాత రైతుకు లాభసాటిగా పాడి సంపదని ప్రభుత్వం గుర్తించి ఈ కార్యచరణకు శ్రీకారం చుట్టిందన్నారు. పాడి రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సోషల్ మీడియా కన్వీనర్ గా కొత్తపల్లి శివయ్య

కనేకల్ డిసెంబర్ 13 ప్రభాతవార్త

కణేకల్ మండలం సోషల్ మీడియా కన్వీనర్ గా కొత్తపల్లి శివయ్య ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానము నియమించింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి శివయ్య మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి మరియు నియోజకవర్గం యువ నాయకుడు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.నా పైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీకి ఎల్లప్పుడు నా సహాయ సహకారాలు, అందిస్తామని, తెలిపారు.

## లోక్ అదాలత్ లో 164 కేసులు పరిష్కారం

### రాజీ కేసులకుచక్కటి పరిష్కారవేదిక లోక్ అదాలత్ - జూనియర్ సివిల్ జడ్జి

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 13 ప్రభాతవార్త:



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తి లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ పి సి (సిసి కేసులు 50 మద్యం సిసి కేసులు 69 చెక్ బౌన్స్ కేసులు 3 (మెయింటైన్స్ ) కేసులు 2 బాంక్ పి ఎల్ సి కేసులు 2 ఎస్ టి సి పెట్టి కేసులు 38 కేసులతో కలుపుకొని లోక్ అదాలత్‌లో 164 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈసందర్భంగా జూనియర్ సివిల్‌జడ్జి మాట్లాడుతూ రాజీకాదగ్గ కేసులకు చక్కటి పరిష్కార వేదికగాలోక్ అదాలత్ అని పేర్కొన్నారు. కేవలం చిన్న పాటి తగాదాలతో మనస్పర్థలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షదారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. రాజీ కాదగ్గ కేసులను సులభమార్గంలో లోక్‌అదాలత్ చక్కటిపరిష్కారం చూపుతుందన్నారు. చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారుల మధ్య సయోధ్య కుదిరితే చెల్లింపులకు దశలవారీ చెల్లింపుగడువుతో అవార్డు జారీ చేస్తామన్నారు.ఇరు వర్గాలనులోక్ అదాలత్‌లో దోషులకు వివరించి భవిష్యత్తులో పునరావృత్తం కారాదని హెచ్చరికలు సైతం జారీచేస్తుండడంతో వారిలో నేర స్వభావాన్ని తగ్గించేందుకు కూడా లోక్‌అదాలత్‌లు దోహదపడుతున్నాయని వివరించారు. సుదీర్ఘకాలం కొనసాగుతున్న సివిల్ తగాదాలు. విభాగపు పరిష్కారం కోసం కోర్టు ను ఆశ్రయించిన వారు సైతం పట్టింపులకు పోకుండా సర్దుబాటు ధోరణిలో పరిష్కరించుకునేందుకు చక్కటిఅవకాశం లోక్‌అదాలత్ కల్పిస్తుందన్నారు. తద్వారా లోక్‌అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జిముజీబ్ పసపలసయ్యద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, నిడిమామిడి శ్రీనివాస్ ,లెక్కల యదుభూషన్, కుంచేపు శ్రీనివాసులు, నాగేంద్ర, మోనిక, కిరణ్, క్రిమినల్ క్లర్క్ మంజునాథ్, సివిల్ క్లర్క్ జ్యోతిభాయి,ఏం ఎల్ ఏ సి లక్ష్మానాయక్, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు కోర్టుకానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## రాజీ కేసులకు చక్కటి పరిష్కార మార్గం ఈ లోక్ అదాలత్ జడ్జి అశోక్ కుమార్

మడకశిర, డిసెంబర్ 13, ప్రభాత వార్త :

రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని జడ్జి ఆర్. అశోక్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణం లో జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఎన్‌ఎల్‌ఏ కేసులు 249కేసులు పరిష్కరింపబడ్డాయి. అందులో ఎక్సైజ్ కేసులు 132 నుండి రూపాయలు 7, 73,000/, క్రిమినల్ కేసులు 24 నుండి రూపాయలు 49,000/, ఎస్ టిసి కేసులు 86 నుండి రూపాయలు 31,400/, ఎన్ ఐ యాక్ట్ కేసులు 04 నుండి రూపాయలు 10,00,000/, సివిల్ కేసులు 03 నుండి రూపాయలు 10,32,044/లు మొత్తం 28,85,444/ జరిమానా విధించినట్లు జడ్జి ఆర్. అశోక్ కుమార్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం చిన్న చిన్న తగాదాలతో మనస్పర్ధలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షిదారులమధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. చెక్ బౌన్స్ కేసులు, భూ తగాదాలు, విభాగపు పరిష్కారకోసం కోర్టును ఆశ్రయించిన వారు పట్టింపులకు పోకుండా సమస్యల ను పరిష్కరించుకునేందుకు చక్కటి అవకాశం ఈలోక్ అదాలత్ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయి అరెస్ట్..!!

### - వేట కొడవలి స్వాధీనం

గుంతకల్లు, డిసెంబర్ 13 ప్రభాతవార్త



స్వాధీనం చేసుకున్న వేట కొడవలి



ముద్దాయిని చూపుతున్న పోలీసులు

పట్టణంలోని అంకాలమ్మ వీధిలో జరిగిన కురుబ చంద్రశేఖర్ హత్య కేసులో ముద్దాయి శివకుమార్‌ను శనివారం అరెస్ట్ చేసి, వేట కొడవలిని స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సిఐ మనోహర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం నంచర్ల గ్రామానికి చెందిన కురుబ చంద్రశేఖర్ భార్య పుష్పావతితో కలిసి స్థానిక అంకాలమ్మ వీధిలో రెండేళ్ల నుండి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వీరికి సంతానం లేదు. వీరి ఇంటిపక్కనే నివాసముంటున్న శివకుమార్ చంద్రశేఖర్ భార్యపై కన్నేశాడు. భర్త ఇంట్లోలేని సమయంలో అర్ధరాత్రి ఇంటికెళ్లి తలుపు కొట్టాడు. కొద్దిరోజుల తరువాత పుష్పావతి ఈ విషయాన్ని భర్తతో పాటు శివకుమార్ బంధువులకు కూడాచెప్పింది. అప్పటినుండి ఇద్దరిమధ్య మనస్పర్ధలువచ్చి ఒకరినొకరు తరచూ గొడవ పడుతుండేవారు. శుక్రవారం ఉదయం కొళాయి వద్ద నీళ్ల పట్టుకునే విషయంలో శివకుమార్ తలుపు కొట్టిన విషయాన్ని చంద్రశేఖర్ మళ్ళీ ప్రస్తావించాడు. దీంతో ఆవేశంతో ఊగిపోయిన శివకుమార్ ప్రతిసారి నన్ను అవమానపరుస్తున్నావు నిన్ను చంపుతానని ఆవేశంతో ఇంట్లోకి వెళ్లిపోయాడు. నీళ్ల పట్టుకుంటున్న చంద్రశేఖర్‌ను ఒక్కసారిగా వేటకొడవలితో వచ్చి మెడపై బలంగా నరకడంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. భార్య పుష్పావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం హనుమాన్ సర్కిల్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న శివకుమార్‌ను సిబ్బందితో వెళ్లి అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## జనసేనపార్టీ నాయకుల చొరవతో రైతుల నీటి సమస్యకు పరిష్కారం

పరిగి డిసెంబర్ 13 (ప్రభాత వార్త):



చెరువు నీటి విడుదలలో పాల్గొన్న జనసేన నాయకులు

పరిగి మండలంలోని చెరువు నీళ్ల పై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు, వర్షాభావం నీటి కొరత కారణంగా పంటలు నష్టపోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని గమనించిన జనసేన పార్టీ నాయకులు రైతుల తరపునపరిగి మండలం ఎమ్మార్వో గారిని కలిసిచెరువు నుంచి కాలువకు వెంటనే నీరు విడుదల చేయాలని కోరగావెంటనే స్పందించిన ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి కాలువలకు నీరు విడుదల చేయించారు.సకాలంలో నీరు అందడంతోరైతులు ఆనందం తో సంతోషాన్ని తెలియజేశారు ఈ సందర్భంగా పరిగి మండలం తహసిల్దార్ కు జనసేన పార్టీ తరపున,రైతులతరఫునహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## మండల పూజకు...పెయ్యాల వారి సాయం

### - అయ్యప్పస్వామి మండల పూజ కార్యక్రమానికి...రూ.లక్ష నగదుతో పాటు 3 క్వింటాళ్ల బియ్యం వితరణ

గోరంట్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త



విరాళం అందజేస్తున్న దాత శివారెడ్డి

గోరంట్ల పట్టణ కేంద్రంలో గల దామర ఒడ్డు వద్ద వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయం మండలపూజా కార్యక్రమానికి గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామానికి చెందినమాజీ సర్పంచు పివి శివారెడ్డి 1,01,016 రూపాయల నగదుతో పాటు అన్నదాన కార్యక్రమానికి మూడు క్వింటాళ్ల బియ్యాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ నెల 21 వతేదీ ఆదివారం 17వ మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే గత 9 సంవత్సరాలుగా మండల పూజా కార్యక్రమానికి పెయ్యాల శివారెడ్డి కుటుంబసభ్యులు విరాళాన్ని అందజేస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్న వారి కుటుంబ సభ్యులకు శ్రీఅయ్యప్పస్వామి ఎల్లవేళలా ఆశీస్సులు అందజేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పివి శివారెడ్డిని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పివి శివారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం శ్రీఅయ్యప్పస్వామి ఆలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టినందున ఆలయ నిర్మాణానికి కూడా ఆర్థిక సహాయం అందజేస్తానని ఆయన కమిటీ సభ్యులకు తెలిపారు. అలాగే కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీఅయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ ఈ ఆలయ నిర్మాణానికి తోడ్పాటు కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులుస్వామి, కమిటీ సభ్యులు గుమ్మయ్యగారిపల్లి ఈశ్వర్‌రెడ్డిస్వామి, రాజశేఖర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, రంగనాథ్, ఆలయ అకౌంటెంట్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు

గుత్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, టిడిపి గుత్తి, పామిడి, మండలాల ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలను శనివారం టిడిపి శ్రేణులు గుత్తి పట్టణం లో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామిలకు గాంధీ చౌక్ వద్ద, రాజీవ్ సర్కిల్లో గజమాలలతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహం నుండి తాడిపత్రి రోడ్డులో ఉన్న స్పందన ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ కేక్ కట్ చేశారు. పెద్ద సంఖ్యలో అభిమానులు ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీ సందర్భంగా పట్టణంలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాలకు చెందిన టిడిపి, జనసేన, బిజెపి, పార్టీల నాయకులు, కార్యకర్తలు, రేషన్‌షాప్ డీలర్లు తదితరులు వేలసంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 21 న పల్స్ పోలియోను విజయవంతం చేయండి

### పీహెచ్సీ ఎం పి హెచ్ ఈ ఓ మనోహర్ బాబు

కనగానపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న హెల్త్ ఎంపిహెచ్ఇఓ మనోహర్ బాబు

మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం హెల్త్ ఎంపీ హెచ్ఈఓ మనోహర్ బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మనోహర్ బాబు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని ఈ పల్స్ పోలియో మండలంలో 4500 మంది 05 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా వారి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని ఆ బాధ్యత హెల్త్ సిబ్బంది, అంగన్వాడి, ఆశ వర్కర్ల బాధ్యతగా పనిచేసే వంద శాతం పూర్తి అయ్యే విధంగా చేయాలని వారికి తెలిపారు. ఈ పల్స్ పోలియో మండల వ్యాప్తంగా 38 పోలియో బూతుల్లో అలాగే కనగానపల్లి, తగరకుంట, మామిళ్ళపల్లి బస్టాండ్ వద్ద కూడా పోలియో చుక్కలు వేయనున్నట్లు అలాగే ఒక మొబైల్ వాహనం ద్వారా కూడా పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిబండ లో సాధారణ సర్వసభ్య సమావేశం

### కీలక శాఖల అధికారులు డుమ్మా

గుడిబండ డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాధమ్మ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పలుశాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఈ క్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే సమావేశాన్ని అరకొర చర్చలతో ముగించారు. అలాగే సర్పంచులుకూడా హాజరుకాకపోవడంతో సమావేశంతూతూ మంత్రంగా ముగిసింది. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి విద్యుత్‌శాఖ, పశువైద్యశాఖ తదితర ముఖ్యశాఖల అధికారులు హాజరుకాకపోవడంతో సమావేశం నిర్వహించి ప్రయోజనం ఏమిటని సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప అసహనం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు అలసత్వంవీడి ప్రజాసమస్యల పరిష్కారానికి నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరయ్యేవిధంగా ఉన్నతాధికారులు చొరవతీసుకోవాలని మండలప్రజలు కోరుతున్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు నాయక్,సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప,జెడ్పీటీసీ భూతరాజు, వైస్ ఎంపిపి రత్నమ్మ,ఎంపిటిసి లు రామచంద్ర,రాజన్న, తదితర అధికారులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

09ATP27_09ATP27.qxd 13-12-2025 PM 11:12 Page 1



# విశాఖలో సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు

-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.వి.రాయుడు
-స్థానిక నాయకులు, కార్మికులతో కలిసి పోస్టర్ల ఆవిష్కరణ



సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త**

విశాఖపట్టణంలో ఈనెల 31వ తేది నుండి 2026 జనవరి 4 వరకు సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు జరుగుతాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.వి.రాయుడు తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని మండల కాంప్లెక్స్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి, స్థానిక కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆర్.వి.రాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడిచేసే విధంగా వ్యవహరిస్తున్నాయని వాపోయారు. లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు 26,000లుగా నిర్ణయించాల్సిన అవసరం ఉందని అన్నారు. యేళ్ల తరబడి పంచాయతీ కార్మికులు, పారిశుధ్య పనుల్లో నిమగ్నమైనప్పటికీ పీఎఫ్, ఈఎస్ఐ అమలుకు అధికారులు, పాలకులు ముందుకు రావడంలేదని వాపోయారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ అమలు అయ్యే వరకు పోరాటాలు నిరంతరాయంగా కొనసాగిస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం ద్వారా 200 రోజులు పనులు, 600 రూపాయలు వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు టి.గోపాల్, బి.గోవిందు, ఎం.గోవిందు, జె.ఓబులేసు, ఎం.నాగేంద్ర, టి.సంజప్ప, కౌలు రైతు సంఘం నియోజకవర్గ నాయకులు వెంకటేశులు, సుంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలయ భవన నిర్మాణాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



భూమి పూజ చేస్తున్న దృశ్యం

**అగళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

అగళి మండలంలోని రామనపల్లి, కొమరేపల్లి పంచాయితీలకు నూతన పంచాయితీ సచివాలయ భవనాలు మంజూరు అయ్యాయి. శనివారం రామనపల్లి సచివాలయ భవన నిర్మాణానికి, కొమరేపల్లి పంచాయితీ నూతన సచివాలయ భవనానికి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, భూమి పూజ చేశారు. ఒక్కో సచివాలయ భవన నిర్మాణానికి రూ.32 లక్షల ప్రకారం 64 రూపాయల అంచనాలతో వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మండల కేంద్రమైన అగళిలో మరుగుదొడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అగళి మరుగుదొడ్ల నిర్మాణానికి, బిసి బాలుర వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్మాణానికి, అగళి ప్రభుత్వ ఆసుపత్రిలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఒక్కొక్క దానికి రూ.3 లక్షల ప్రకారం 9 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. అదే విధంగా నర్సాంబుది అయ్యప్పస్వామి దేవాలయం వద్ద సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. రామణపల్లి సచివాలయ భవన నిర్మాణం అనంతరం ఎంఎల్ఏ ఎంఎస్‌రాజు మాట్లాడుతూ.. రామణపల్లి పంచాయితీలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు దాదాపు 30 లక్షలు ఇప్పటికే ఖర్చు పెట్టామని, ప్రస్తుతం సచివాలయ భవన నిర్మాణానికి 32 లక్షలు మంజూరు చేయించామని, రాబోవు సర్పంచు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తప్పకుండా అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతోందని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి సిమెంట్ రోడ్లు నిర్మించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ, మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు కెంచు యాదవ్, శివరాములు, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, యువత గోవిందరాజు, శివకుమార్, మాజీ ఎంపిపిలు బసవరాజు, నరసింహప్ప, షౌకతలి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు నారాయణప్ప కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్ కూల్చిన వారిపై, ధర్నా చేపట్టిన వారిపై కేసులు నమోదు చేసిన ఎస్ఐ

**పెనుకొండ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని మావుటూరు వద్ద శుక్రవారం రాత్రి బస్సు షెల్టర్ ను కూల్చివేసిన వారి పైన బస్ షెల్టర్ కూల్చినందుకు కేసు నమోదు చేసినట్లు పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా రోడ్డుపై ధర్నా చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించినందుకు ధర్నా నిర్వాహకుల పైన కేసు నమోదు చేసినట్లు పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు ప్రభాతవార్తకు తెలిపారు.

# టీచర్స్ క్రికెట్ టోర్నీలో... గోరంట్ల టీం విజేత

- కొత్తచెరువులో...గోరంట్ల క్రికెట్ జట్టు జయకేతనం



గెలుపొందిన టీచర్స్ జట్టు

**గోరంట్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం డివిజన్ స్థాయిలో ప్రారంభమైంది. పుట్టపర్తి డివిజన్‌లో జరిగిన క్రికెట్ మ్యాచ్‌ను కొత్తచెరువు ప్రభుత్వ బాలుర హై స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. కొత్తచెరువు, గోరంట్ల మండలాల మధ్య మధ్యాహ్నం నిర్వహించిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన గోరంట్ల జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేసిన కొత్తచెరువు జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 89 పరుగులు చేయడం జరిగింది. ఈ టార్గెట్‌ను గోరంట్ల మండల జట్టు 13 ఓవర్లలో పూర్తిచేసి విజయం సాధించడం జరిగింది. గోరంట్ల జట్టు ఆదివారం మధ్యాహ్నం జరగబోయే సెమీఫైనల్‌లో పుట్టపర్తి టీంతో ఆడటం జరుగుతుంది.

# తంబాళహట్టి రోడ్డు పరిశీలించిన జనసేన నాయకులు

**అమరాపురం డిసెంబర్ 13 ప్రభాతవార్త**



రోడ్డును పరిశీలిస్తున్న జనసేన నాయకులు

మండల పరిధి లోని తంబాళ హట్టి అంధ మహిళల క్రికెట్ కెప్టెన్ దీపిక స్వగ్రామం. ఈ గ్రామానికి పంచాయతీ కేంద్రమైన హేమవతి నుంచి కానీ, పంచాయతీ పరిధిలో ఉన్న గునేహళ్లి నుంచి గాని రహదారులు లేకనానా ఇబ్బందులు గ్రామప్రజలు ఎదుర్కొటున్నారు. శుక్రవారం విజయవాడలో జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను భారత అంధ మహిళల క్రికెట్ జట్టుని ఘనంగా సన్మానించడం విదితమే. ఈ సందర్భంగా అంధ మహిళల క్రికెట్ కెప్టెన్ టి సి దీపిక మాట్లాడుతూ మడకశిర తాలూకా అమరాపురం మండలం హేమావతి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి తంబాలహట్టి నా స్వగ్రామానికి రహదారులు లేక నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి తెలియజేయడంతో దానిపై స్పందించినటువంటి పవన్‌కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో అమలు చేయడం రాష్ట్రంలో మంజూరైనటువంటి రోడ్లలో ఈ గ్రామానికి కూడా ఉండడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని అధికారులకు తెలిపారు. గునెహళ్లి నుంచి తంబాలహట్టికి 3కోట్లతో, హేమావతి నుంచి తంబాలహట్టికి 3.20కోట్లతో రోడ్డుమంజూరు అయిందని విషయం తెలుసుకొని వెంటనేపనులను ప్రారంభించాలని అధికారులకుఆదేశించారు. విషయం తెలుసుకున్న టువంటి జనసేన నాయకులు ఈ రోడ్డును పరిశీలించడానికి నియోజకవర్గ నాయకులువచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రంగస్వామి,సింగల్ విండోడైరెక్టర్ డాక్టర్ దనుంజయ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మారుమూల ప్రాంతంలో ఉన్న ఈగ్రామానికి రోడ్డుమంజూరుచేయడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద కృష్ణ , గుడిబండ మండల కన్వీనర్ మంజునాథ్, మండల ఉపాధ్యక్షుడు స్థానిక నాయకుడు గునేహళ్లి శివకుమార్ యాదవ్, మండల జనసేనవైస్‌ప్రెసిడెంట్ అనిల్,స్థానిక టిడిపినాయకుడు రంగస్వామి, జనసేన యశ్వంత్,నాగార్జున, బిజీహళ్లి ఉదయ్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ మండలనూతన కార్యవర్గం ఎంపిక



యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గసభ్యులను సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి

**ధర్మవరంటౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త**

యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్టు ఆ శాఖ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శనివారం యూటీఎఫ్ శాఖ జిల్లా కార్యదర్శి రామకృష్ణనాయక్ అధ్యక్షతన ఎన్నికల పరిశీలకులు జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి మండలనూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. మండల గౌరవాధ్యక్షులుగా విజయభాస్కర్, అధ్యక్షులుగా ఆం జనేయులు, ఉపాధ్యక్షురాలు రమీజాబి., ప్రధానకార్యదర్శి వెంకటకిశోర్, .కోశాదికారిగా జనార్ధన్ బాబు, కార్యవర్గసభ్యులుగా శ్వేత, వేణుగోపాల్, అంజిలను ఏకగ్రీవంగా ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ....ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తోందని గుర్తుకుచేశారు. మండలం లోని ఉపాధ్యాయులకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎటువంటి పక్షపాతం లేకుండా వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సకలచంద్రశేఖర్, పాల్గొన్నారు. సురేశ్, అమరనారాయణరెడ్డి

# చెస్ తో మేధాశక్తిని పెంపొందించుకోవచ్చు

ఆలిండియా ఓపెన్ చెస్ టోర్నీ ప్రారంభంలో ఆర్గనైజింగ్ ప్రసిడెంట్, సెక్రటరీ, యువర్స్ పౌండేషన్ ప్రతినిదులు

**ధర్మవరంటౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈశ్వరప్ప



చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చెస్ క్రీడతోమేధాశక్తిని పెంపొందించుకోవచ్చని డాక్టర్ నాగమణి మెమోరియల్ ఆలిండియా ఓపెన్ చెస్ టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈశ్వరప్ప తెలిపారు. పట్టణంలోని కొత్తపేట సీతా రామాంజినేయస్వామి కళ్యాణమండపంలో శనివారం హైబ్రో చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలిండియా ఓపెన్ చెస్ పోటీలను ముఖ్యఅతిదిగా విచ్చేసిన ఏపీ చెస్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుమన్,టోర్నీ ఆర్గనైజింగ్ ప్రసిడెంట్ చాంద్ బాషా, టోర్నీ హానరల్ బుల్ ప్రసిడెంట్ డాక్టర్ బీవీ సుబ్బారావు, టోర్నీ డైరెక్టర్ హైబ్రో చెస్ అకాడమి నిర్వాహకుడు ప్రారంభిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి దాదాపు 235 మంది చెస్ క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమన్నారు. ముఖ్యంగా చెస్ క్రీడ అంటే మెదడును ఉపయోగించే ఆడేదన్నారు. ఈ క్రీడ వల్ల మేధస్సు ను పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతి ఏటా హైబ్రో అకాడమీ ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి క్రీడల్లోనూ గెలుపోటములు సహజమని వాటిని స్పోర్టీవ్ తీసుకోవాలన్నారు. ఆదివారం ముగింపు టోర్నీ ఉంటుందని, ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని టోర్నీ డైరెక్టర్ జాకీమ్హుస్సేన్ తెలి పారు.ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ ప్రసిడెంట్ శీలానాగేంద్ర, సెక్రటరీ జయరాం, ట్రెజరర్ వంకదాని మోహన్, ఆర్గనైజింగ్ ప్రసిడెంట్ చాంద్ బాషా, టోర్నీ ఆర్గనైజింగ్ డైరెక్టర్ పోలాప్రభాకర్, యువర్స్ పౌండేషన్ ప్రతినిదులు వైకేశ్రీనివాసులు, రాదాకృష్ణ, బండ్లపల్లిరంగనాథ్, ఓవీప్రసాద్, ఆదిశేషులు, గర్రెరమేశ్ బాబు, వాసులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బుక్కిట్ల అశోక్ కన్నుమూత

-అనారోగ్యంతో స్వగృహంలో తుదిశ్వాస విడిచిన మాజీ ఎమ్మెల్యే తనయుడు

**ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త**



బుక్కిట్ల అశోక్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్, తాలుకా వీరశైవ సంక్షేమ సమాజం మాజీ అధ్యక్షుడు బుక్కిట్ల అశోక్ (74) శనివారం మధ్యాహ్నం కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. మాజీ ఎమ్మెల్యే బుక్కిట్ల బసప్ప తనయుడైన బుక్కిట్ల అశోక్ పీసీసీ డెలిగేట్‌గా కాంగ్రెస్ పార్టీకు సుదీర్ఘకాలం సేవలందించారు. ఆయనకు భార్య శకుంతలమ్మ, ఇద్దరు కుమార్తెలు ప్రియ, శ్రీలక్ష్మి, కుమారుడు చంద్ర ఉన్నారు. బుక్కిట్ల అశోక్ అంతక్రియలు ఆదివారం వీరశైవ రుద్రభూమిలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న కేఎల్ స్వామిదాస్

**గుంతకల్లు, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకుంటున్న స్వామిదాస్

మండల పరిధిలోని కసాపురం గ్రామానికి చెందిన మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నట్లు శనివారం తెలిపారు. ఈ నెల 12న దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సుమనాక్షర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు పొందిన పలువురిని దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అవార్డులకు ఎంపిక చేశారు.

# ఘనంగా గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు

**గుంతకల్లు, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న పార్టీ నాయకులు

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంతకుముందు పట్టణ ప్రధాన కూడళ్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసి వృద్ధాశ్రమంతో పాటు మున్సిపల్ కార్యాలయం ముందు పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# యుటిఎఫ్ రథ సారధులు చాంద్‌బాషా, నాగేష్

- అధ్యక్షులుగా చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా నాగేష్ ఎంపిక

**గోరంట్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త**





మండల అధ్యక్షులుగా ఎన్నికైన చాంద్‌బాషా, మండల ప్రధాన కార్యదర్శి నాగేష్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ గోరంట్ల మండల సర్వసభ్య సమావేశం గోరంట్ల పట్టణంలోని ఎంఆర్‌సి ఆవరణంలో మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండల శాఖను ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులుగా చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శిగా నాగేష్, గౌరవాధ్యక్షులుగా కృష్ణ ప్రసాద్, జిల్లా కౌన్సిలర్‌గా రామాంజనేయులు, కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షులుగా నరసింహులు, ట్రెజరర్‌గా రామకృష్ణ తదితరులతో మండల కమిటీని శనివారం ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు మారుతి శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ గోరంట్ల మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని అదేవిధంగా ఏవైనా సమస్యలు ఉంటే మండల శాఖ దృష్టికి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 12వ పిఆర్‌సి కమిటీని వేయాలని, కమిటీ నియామకం ఆలస్యం అయితే వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, బకాయి పడ్డ డిఏలను మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయులు అందరికీ బోధనేతర పనులన్నీ రద్దుచేసి కేవలం బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాబు, జిల్లా కార్యదర్శి క్రిష్టప్ప, హిందూపురం ప్రధాన కార్యదర్శి చెన్న, అనిల్, చిలమతూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గోరంట్ల మండల సీనియర్ నాయకులు మధుసూదన్, హిదయతుల్లా, వెంకటేష్, రామచంద్ర, సూర్య నారాయణరెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, క్రిష్టప్ప, సురేష్, అంజనప్ప, ఈశ్వరప్ప, ఆంజనేయులు, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు పయ్యావుల సోదరుల అన్నదానం

-అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అయ్యప్ప మాలదారులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త**

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు శనివారం అన్నదానం (బిక్ష) నిర్వహించారు. ప్రతి ఏడాది అయ్యప్పస్వామి గ్రామోత్సవం రోజు మాలదారులకు పయ్యావుల సోదరులు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఉదయం ఆలయంలో అయ్యప్పస్వామికు విశేష అభిషేకాలు, పూజలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, మాదినేని రామాంజినేయులు, ఎర్రిస్వామినాయుడు, మోపిడి గోవిందు, పి.రాజేష్, బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శరణుఘోషతో మారుమ్రోగిన ఉరవకొండ..!

-వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం
-వందలాదిగా హాజరైన అయ్యప్ప మాలదారులు
-బాణాసంచా పేల్చుతూ దారిపొడవునా నృత్యాలు

**ఉరవకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



వాహనంలో కొలువైన అయ్యప్పస్వామి ఉత్సవమూర్తి



గ్రామోత్సవం దృశ్యం

అయ్యప్పస్వామి గ్రామోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మార్గశిర నవమి శనివారం రాత్రి ఉరవకొండ పట్టణంలో అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. స్థానిక గవిమఠంవద్ద మఠంవద్ద నుంచి ప్రత్యేకంగా అలంకరించిన అశ్వ వాహనంలో అయ్యప్ప ఉత్సవమూర్తిను కొలువుదీర్చి కన్యకామణులు హారతులతో ముందు నడువగా రాత్రి పొద్దుపోయే వరకు గ్రామోత్సవం కొనసాగింది. గ్రామోత్సవానికి వందలాదిగా హాజరైన అయ్యప్ప మాలదారులు, భక్తులు దారిపొడవునా బాణాసంచా పేల్చుతూ భజనలు, భక్తిగేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. వివిద వేషదారణలు, కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా గ్రామోత్సవం సందర్భంగా స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు పడిమెట్ల పూజ, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 394 కేసుల పరిష్కారం

-రూ.60.65 లక్షల సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూళు

**ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త**



ఉరవకొండ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్ దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం మండల న్యాయ సేవా అధికార కమిటీ ఆధ్వర్యంలో జూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి.దుర్గా కళ్యాణి అధ్యక్షతన జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 394 కేసులు పరిష్కారంకాగా కక్షిదారులను నుండి 60,65,747 రూపాయలు సెటిల్‌మెంట్ మొత్తాలు, అపరాధ రుసం వసూళు చేయడం జరిగిందని కోర్టు వర్గాలు తెలిపాయి. లోక్ అదాలత్‌లో ఐపీసీ, బీఎన్ఎస్ కేసులు 18, ఎక్సైజ్ కేసులు 107 పరిష్కారంకాగా 3,60,347 రూపాయలు, ఈపీ కేసు ఒకటి పరిష్కరంకాగా 1,80,000 రూపాయలు, ఓఎస్ మణి కేసులు 20 పరిష్కారంకాగా 13,87,000 రూపాయలు, ఎస్‌టీసీ (పెట్టి) కేసులు 223 కేసులు పరిష్కారంకాగా 1,06,000 రూపాయలు, బ్యాంకు పీఎల్‌సీ కేసులు 25 పరిష్కారంకాగా 24,12,400 రూపాయలు వసూళు చేయడం జరిగిందని వివరించారు. ఈ లోక్ అదాలత్‌లో ఏపీపీ శ్యామల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌బాబు, బెంచ్ సభ్యులు లక్ష్మినారాయణరెడ్డి, తుకారం, అడ్వకేట్లు రామమోహన్, నాగేంద్ర, శ్రీనివాసులు, దామోదర్‌నాయుడు, లీలావతి, సురేష్‌బాబు, విజయ్‌కుమార్, ఆదినారాయణరెడ్డి, పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు, వివిధ బ్యాంకుల అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎంపీ బికే అల్లుడు శశిభూషణ్

**పెనుకొండ డిసెంబర్ 13 (ప్రభాతవార్త)**



సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎంపీ అల్లుడు శశిభూషణ్

పెనుగొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి కార్యాలయంలో మడకశిర నియోజకవర్గం రొళ్ల మండల కేంద్రానికి చెందిన నాగ లింగాచారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ81,258 చెక్కును శనివారం హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్ అందజేశారు.

# మీనుగ రాజుకు డా॥బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు

-అవార్డును ఢిల్లీలో అందజేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమి



డా॥బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును అందుకున్న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనుగ రాజు

**ఉరవకొండ, డిసెంబరు 13 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణానికి చెందిన ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనుగ రాజు డా॥బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో దళిత సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు సుమనాక్షర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. భారత స్వాతంత్ర్య సమరయోధులు, దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్, ఆయన అనుచరుడు సుమనాక్షర్ 1984లో భారతీయ దళిత సాహిత్యఅకాడమిను స్థాపించారు. షెడ్యూల్‌కులాలు, తెగులు, వెనుకబడినకులాలు, రచయితలు,కవులు,కళాకారులకు, పేదవర్గాలకు స్వచ్ఛందంగా సేవలందించే సంఘ సేవకులను గుర్తించి గౌతమ బుద్ధుడు, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, జ్యోతిభాపూలే, సావిత్రీబాయి పూలే సాహితీ పురస్కారాలను ప్రతి యేటా అందిస్తున్నారు. ఈ క్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీనుగ రాజు ఎస్సీ వర్గీకరణ, ప్రజాస్వామ్య ఉద్యమంలో పోషించిన పాత్రలను పరిగణిలోకి తీసుకొని అవార్డుకు ఎంపికచేసి అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత మీనుగ రాజు మాట్లాడుతూ అవార్డు తనకు బాధ్యతను మరింత పెంచిందని రెట్టింపు ఉత్సాహంతో చేతనైనంతమేర ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానన్నారు. జాతీయ దళిత సాహిత్య అకాడమికు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహితలైన ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులైన మీనుగ రాజు, కె.ఎల్.స్వామిదాస్‌కు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల చాకరి రవి శుభాకాంక్షలు తెలిపారు.

